# ఆరాధన

- రచన: శ్రీ వేమకోటి సీతారామశాస్త్రి -

దూరాల తీరాల అంచునుండి కన్పించే నీ సౌందర్యంలో యెంత ఆకర్షణ వుంది? నా హృదయం ఆ సౌందర్యం కోసం సంతసించి పోతుంది.

ఆ సౌందర్యం నా జీవితంలో నింపుకునేంత వర'కూ' నా జీవితం యెడారిలాంటిదే.

నేనన్వేషించే, సుఖశాంతులు నీ సౌందర్యంలో వున్నాయి.

నీ సాహచర్యం లభించేంతవరకూ నీ అన్వేషణ సాగుతూనే వుంటుంది.

అందుకే నాకుసంతృప్తి శాంతిలేదు; జీవన యాత్రలో. నడుస్తున్నాను. నా కళ్లు అలిసి పోతున్నాయి.

నాగొంతులో శీయదనం ఎగిరి పోతున్నాది ఎక్కడో నందనవనంలాంటిది కన్పించింది.

ఆ వనం నిండా రంగు రంగుల పరిమళ పుష్పాలు వినూత్న సౌరభంతో స్వాగితం పలికాయి. నా దేహం గగుర్పొడిచింది ఆనందంతో. లోపల అక్కడో కొలను.

చంద్రుడికోసం కలువలు యెదురు చూస్తున్నాయి. కళ్ళల్లో కాంతుల్ని నింపుకుంటూ యెంత అదృష్టవంతుడు శశాంకుడు ఆ కలువ పూవ లమర్చినావు.

నా ప్రేయసివి; జీవితపు అనురాగాల స్రవంతి. ముగ్ధమై స్నిగ్ధమై, నేత్రాంచలాలు వర్షించే, అమృతవాహినివిగా, అపూర్వ సౌందర్యమూర్తిగా సాక్షాత్కరించావు.

నీ సౌందర్యం వర్ణనాతీతం నీ కంఠమాధుర్యానికి కోయిలకూడాఅసూయపడుతున్నాది.

నీ సౌందర్యపు వెలుగును, గుండెలో బొమ్మగీచుకున్నాను.

నేను చిత్రకారుణ్ని కాకపోయినా; నీ సాన్నిధ్యంలో నా జీవితం సఫలం చేసుకుంటాను.

నిన్ను పిలుద్దామనుకున్నాను.

కానీ యేమైంది.

నా స్వార్థానికి నీ సౌందర్యం బలి చేయలేను. యిలా జరగకపోతే నీ సౌందర్యం నశించదు. వాడిపోదు;

నీ ఆరాధనాభావం; తపస్సు నశించిపోదు నీ కంఠం జారపోతుంది.

నిన్ను చూచి కోకిల గర్విస్తుందపుడు. నీ సౌందర్యం నీటి బయటకు తీసిన కలువ కాడలా, వసివాడి పోతుంది.

ఈ పరిమళ పుష్పాలు, పిచ్చిపూవులై పోతాయి.

నా ఆశయం నెరవేరదు.

మళ్ళీ నీ సౌందర్యం, నా హృదయంలో నింపుకోవాలంటే దూరంగానే వుండాలి.

మళ్ళా నడక సాగించాను.

నడిచి పోతున్నాను.

నీ నీడ నా వెంట వస్తున్నాది.

ముళ్లు తొక్కాను.

నా పాదాలక్రింద నలిగిన పిచ్చి గడ్డి పువ్వులు కెంపుల్లాగా తయారయాయి.

నన్ను చూచి-హసియించాయి.

నిరంతరయాత్రలో మెఱుపులు, మలుపులు తిరిగి పోయాయి.

నా జీవితాన్ని గూడా కల్పుకుని జాలి పడే రోజులు వచ్చాయి.

అయినప్పటికీ నా ప్రేయసి సజీవంగా నిత్య నూతన సోయగాలతో హృదయంలో నుండి నాతో మాట్లాడుతూనే వుంది.

(తరువాయి 18వ పేజీలో)

పోరాడేవాడివనీ, ఆకలితో చచ్చిపోతున్నాననీ అనగానే నేను అలమారలోనుండి రొట్టిముక్క తీశాను అయ్యో పాపం రొట్టి తిని ఎన్నిరోజులయిందో ఏమో అన్పించింది. అతడి గొంతు విని అతడు సత్యంగా గూఢ వ్యక్తే అనుకున్నాను. ఆ రొట్టి తీసుకుని అతుగు వేయబోతుండగా అమ్మ చెయ్యి పట్టుకుని ఆపింది. వాడు తీరా వెళ్ళిపోయాక అమ్మ పలికింది 'రొట్టె పట్టుకుని ఎక్కడికి బయలుదేరావు?'

అపుడు తెలిసింది నాకు నేనేంచెయ్యబోతున్నానో- 'కుక్కకు రొట్టి వేద్దామని వెళ్తున్నాను' - అన్నాను.

'మీ నాన్న మెడకు ముప్పు తెస్తున్నావు మూర్ఖుడా- వాడు పోలీసు మనిషని తెలియదూ - ఇక్కడికి ఎవరు వస్తున్నారో పోతున్నారో తెలుసుకోవాలని వాడి ఎత్తు...అదీగాక కుక్క అంటున్నావే - ఏ కుక్క? మన 'కూచి' లేదుగా' అంది అమ్మ.

కూచి చంపబడిందన్న విషయం మరిచేపోయాను నేను. నీ అరెస్టు తర్వాత కొద్దిరోజులకు - మేయరు, గుమాస్తా వేసిల్, మన పొరుగింటి వుల్కోస్, టవునునుండి మరొక మనిషి (అతడు నిన్నరెస్టుచేసినవాడిలో ఒకడని అమ్మ చెప్పింది) వచ్చారిక్కడికి. మన కుక్క ఎక్కువ మొరుగుతున్నదని చుట్టుప్రక్కలవారికి రాత్రిపూట నిద్రాభంగ మవుతున్నదని ఫిర్యాదు తనకు వచ్చిందనీ, కుక్కను చంపేయాలని - అన్నాడు మేయర్.

అమ్మ ఏడుపు మొదలెట్టింది, కూచి మీద ఆమె ప్రేమ నీకు తెలుసుగా ... కూచి అమ్మ వెనకాల, దాక్కుని వేసిల్‌ని చూచి మొరగసాగింది...మన కంచె చుట్టూ తిరుగుతుంటాడని వేసిల్‌ని చూస్తే కూచికి మంట...అసలిదంతా వేసిల్ పనే!

'వుల్కోస్ - దాన్ని కాల్చివేయి-' అన్నాడు వేసిల్ కాని వుల్కో ఒప్పుకోలేదు - 'మా ప్రక్కింటివారి పెంపుడు జంతువును చంపడం నాకు ధర్మంకాదు. అదీగాక నేనెపుడూ ఏ జంతువునూ చంపలేదు. నేను ఒక కోడినికూడ నరకలేదు వేసిల్ - ఎవరినయినా అడిగి చూడు-'

ఆ టవున్ మనిషి వుల్కో వైపు చూసి అన్నాడు- 'ఆహా ఎంత దయగల హృదయం నీది...నీకు సర్కారువారొక తుపాకీ ఇచ్చారెందుకు? మరి అడవిలో గూఢచారి ఎవడయినా ఎదురయితే వాడిమీద దయచూపించి తుపాకిని వాడికిచ్చివేస్తావా?'

వుల్కో మామయ్య ఏదో గొణిగాడు గాని కూచి నేమీ చెయ్యలేదు. వేసిల్ చంపాడు కూచిని. రెండు సార్లు తుపాకీ పేల్చాడు. కూచి నేల కూలింది మళ్ళీ లేచింది కాని మెడ వాలింది అది మళ్ళీ పడిపోయింది. దాని తలను ఒడిలోకి తీసుకుంది అమ్మ ఏడిచింది. అరవసాగింది.

'వేసిల్...ఇక నువ్వు మా కంచె చాటున నక్కి వుంటే నిన్ను వారించేవారెవ్వరూలేరు ... ఇకనుండీ నువ్వే మా కుక్కవు - నువ్వే మా ఇంటికి కాపలాదారుడివి - అపుడపుడూ మొరుగుతూ వుండు - నీకంత రొట్టెముక్క పడేస్తుంటాము-'

అమ్మ ఆరోజంతా ఏడిచింది. నువ్వు చనిపోయావని ఎవరో చెప్పినందుకు ఏడుస్తూందేమోనని అనుకున్నారు జనం.

కాని నువ్వు చనిపోలేదు. నిన్ను ఎవరూ చంపలేదు. నువ్వు బ్రతికే వున్నావు నాకు తెలుసు. నేను నిన్ను చూస్తున్నాను. నీతో మాట్లాడుతున్నాను. నువ్వు నిజంగా చనిపోతే ఇదంతా ఎట్లా సాధ్యం! ...

...అమ్మ చీకటిలో ఇంకా ఏడుస్తూనేవుంది. కిటికీ అవతలనుండి అతడు వెళ్ళిపోగానే ఆమె ఏడుపు మొదలెడుతుంది మొదట ఏడవ్వద్దని ఆమెకు చెప్పేవాడిని. కాని పాపం ఏడుపును ఆపడం ఆమె శక్తిలో లేదు. అందుకని ఇపుడు నేనేమీ చెప్పడంలేదు. ఏడ్చి ఏడ్చి, అలసిపోయి చివరకు కుర్చీలో కూర్చునే నిద్రపోతుంది ఆమె. ఇంక ఆమెను నెమ్మదిగా పడకమీదకు చేర్చి, ఆమె తలక్రింద దిండు - అమర్చి, ఆమెమీద ఒక దుప్పటి కప్పాలి.

ఆ తర్వాత నేను కోస్త్యా ప్రక్కకు వెళ్ళి పడుకుంటాను. నాన్నా! వుండు, నేను పడుకునేదాక వెళ్ళిపోకు.

నేను చిన్నవాడుగా వుండేటప్పుడు నువ్వు నా ప్రక్కన పడుకుని, నా పాదాలను నీ మోకాళ్ళ మధ్య పెట్టుకునేవాడివి, గుర్తుందా, అట్లా ఇప్పుడుకూడా నువ్వు నా ప్రక్కన పడుకుంటే ఎంత బాగుండును.

గుడ్ నైట్ నాన్నా!

---

(11వ పేజీ తరువాయి)

నేననుభవిస్తున్న ఆనందం ఏ వేవీ కావ్యంగా రాయలేదు.

ఏ గాయకుడు సంగీతంలో వ్యక్తం చేయలేదు.

ఏ చిత్రకారుని కుంచె, నా అనుభవాన్ని చిత్రించలేదు.

యిది నా ఆరాధన; హృదయానికి మాత్రమే అనుభవవైక వేద్యం.